సాక్షి e-paper

Print Email Clip Article Image View

Rate This Article



# కష్టపడితేనే స్వప్నం సాకారం

## బ్యాంకింగ్ రంగంపై అవగాహన సదస్సులో టైమ్ కోర్సు డైరెక్టర్ మనోజ్ సేథి

భోలక్‌పూర్, న్యూస్‌లైన్ :

కల నెరవేరాలంటే కష్టించి చదవాలని ట్రూమ్ ఫాంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (టైమ్) కోర్సు డైరెక్టర్ మనోజ్ సేథి విద్యార్థులకు సూచించారు. సాక్షి టైమ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బ్యాంకింగ్ రంగంపై అవగాహన సదస్సు జరిగింది. దీనికి హాజరైన టైమ్ కోర్సు డైరెక్టర్ మనోజ్ సేథి బ్యాంకింగ్ రంగంలో ఎలా రాణించాలి, పరీక్షలు ఎలా రాయాలి తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. దీంతో పాటు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ), లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ), నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీస్ లిమిటెడ్ (ఎన్ఐసీఎల్), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బీఐ) తదితర సంస్థల్లో కూడా ఉద్యోగాలు ఎలా సాధించాలి, ఆయా కోర్సులు ఎలా చదవాలనే విషయాలను వివరించారు. టీఐఎమ్ఇలో ఆయా కోర్సుల్లో చేరాలంటే డిగ్రీ తప్పనిసరిగా పూర్తి చేసి ఉండాలన్నారు.



సదస్సులో బోధిస్తున్న పీసీ రెడ్డి



హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

ఇందులో ఆఫీసర్లకు అయితే 30 ఏళ్ల వయస్సు, క్లర్క్ పోస్టులకు అయితే 28 ఏళ్ల వయస్సుండాలని తెలిపారు. బ్యాం కింగ్ రంగాన్ని ఎందుకు ఎంచుకోవాలి, ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి, పరీక్షలు ఎలా రాయాలి, ప్రిపరేషన్ ఎలా చేయాలి తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. టైమ్ ఇంగ్లిషు డిపార్ట్‌మెంట్ హెడ్ పి.సి.రెడ్డి ఆంగ్లంలో ఎలా మాట్లాడాలి, పరీక్షల సమయంలో ఎలా రాయాలనే విషయాలను వెల్లడిం చారు. ఇంగ్లీషు రావాలంటే చదవడం, గ్రామర్ రూ ల్స్ తెలుసుకోవడం చేయాలన్నారు. టైమ్ అకడమిక్ జనరల్ మేనేజర్ హిదయతుల్లా మాట్లాడుతూ కళ అంటే కష్టిస్తే లభించేదని అన్నారు. ప్రతి విద్యార్థి విధి గా కరెంట్ అఫైర్స్ చదువుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.

### బ్యాంకింగ్ కోర్సు చేస్తా



సదస్సులో నిపుణుల ప్రసంగాల వల్ల బ్యాంకింగ్ కోర్సుపై ఉన్న అనుమానాలు పోయాయి. ప్రస్తుతం డిగ్రీ చదువున్నాను. పూర్తవగానే బ్యాంకింగ్ కోర్సు చదువుతా.

– మానస, డిగ్రీ విద్యార్థిని, మెహిదీపట్నం

### అవకాశాలపై అవగాహన



నేను ఎమ్మెస్సీ చదువుతున్నాను. ఈ సదస్సు ద్వారా బ్యాంకింగ్‌తో పాటు ఇతర రంగాలపై మంచి అవగాహన వచ్చింది. ఎల్ఐసీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయని తెలిసింది.

– కాత్యాయిని, ఎమ్మెస్సీ విద్యార్థిని, నల్లకుంట

### సదస్సులతో ఉపయోగాలెన్నో



సదస్సులో మంచి విషయాలు తెలిపారు. బ్యాంకింగ్ కోర్సు చదువుతున్న నాలాంటి వాళ్లకు ఇలాంటి సదస్సులు బాగా ఉపయోగపడతాయి. వివిధ అంశాలను క్షుణ్ణంగా వివరించారు. సాధన చేస్తే విజయం తప్పక సిద్ధిస్తుందన్న నమ్మకం వచ్చింది.

– రవి, బ్యాంకింగ్ కోర్సు, ఓయూ




*Free Shipp
getit BAZAAR
Buy TV Audio &
Video Items online.
Indianstyle!
Starting at ₹3450
Visit now
www.getitbazaar.com